క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి లక్ష విరాళం



విరాళమిస్తున్న విజయ్‌కుమార్

వి.కోట: పట్టణంలోని శ్రీరామ ఆలయం, భజన మందిర నిర్మాణానికి మండలానికి చెందిన కొంగాటం విజయ్‌కుమార్ 1,11,116 రూపాయల విరాళాన్ని మంగళవారం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు ఇచ్చారు. ఆలయ నిర్మాణానికి దాదాపు రూ.60 లక్షలు వరకు ఖర్చు అవుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో నాగ రాజేంద్ర, రాజేంద్ర, ఆంజనేయులు, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రతిభావంతులకు పుస్తకాల విరాళం



పుస్తకాలు పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

పుంగనూరు: పట్టణంలోని వాసవిక్లబ్ ప్రతినిధులు భవిత స్కూల్‌లోని ప్రత్యేక ప్రతిభావంతులకు పెన్నులు, నోట్‌పుస్తకాలు విరాళంగా అందజేశారు. మంగళవారం వాసవిక్లబ్ ఫౌండర్ చంద్రసేనగుప్తా జయంతి పురస్కరించుకుని క్లబ్ ప్రతినిధులు సురేష్, రామకుమార్, కృష్ణమూర్తి , రాజేంద్ర ఈ కార్యక్రమం నిర్వహించారు. అలాగే చాక్లెట్లు, బిస్కెట్లు కూడా పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు వెంకట్రమణ, బిందు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



మాట్లాడుతున్న డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

పులిచెర్ల(కల్లూరు): ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారనేది గుర్తెరగాలని పులిచెర్ల పీహెచ్‌సీ మెడికలాఫీసర్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పీహెచ్‌సీలో ఆశా కార్యకర్తలకు సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. పిల్లలకు తల్లిపాల ఆవశ్యకత, ఆ తర్వాత ఇవ్వాల్సిన అనుబంధ ఆహారం, ఫైబర్, ప్రొటీన్ల గురించి, సీజనల్ వ్యాధుల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి చంద్రయ్య, సూపర్‌వైజర్ ప్రమీల, పురుషోత్తం పాల్గొన్నారు.

నానో యూరియాతో అధిక దిగుబడులు

రొంపిచెర్ల: నానో యూరియాతో అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయాధికారి శ్రావణి అన్నారు. ఆమె మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. వరినాట్లు వేసేందుకు యూరియా లభించడం లేదని, దీనిని దృష్టిలో ఉంచుకుని రైతులు నానో యూరియాను వాడాలని, యూరియా ఎకరాకు రెండు నుంచి మూడు బస్తాలు వేయాల్సి ఉందన్నారు. అయితే పంటపై రెండు మూడు రోజులు మాత్రమే దీని ప్రభావం ఉంటుందన్నారు. అయితే నానో యూరియా పిచికారీ చేస్తే పంటపై 8 నుంచి 10 రోజుల వరకు ప్రభావం ఉంటుందన్నారు. ఎకరా పంటకు 500 మి.లీ నానో యూరియాను 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు.

కాణిపాకంలో అలరించిన రజని నృత్య ప్రదర్శన



నృత్య ప్రదర్శన చేస్తున్న డాక్టర్ రజని

పలమనేరు: పట్టణానికి చెందిన నృత్య కళాకారిణి డాక్టర్ రజని కాణిపాకం బ్రహ్మోత్సవాల్లో కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనతో భక్తులను మంత్రముగ్ధుల్ని చేశారు. ఆమె ఇప్పటికే జాతీయ స్థాయిలో పలు నృత్య ప్రదర్శలు చేసి పలు అవార్డులు, ప్రశంసాపత్రాలు అందుకోవడం, మరోవైపు స్థానికంగా ఎందరో చిన్నారులకు ఆమె కూచిపూడి నృత్యంలో శిక్షణ ఇస్తుండటం విదితమే.

రథోత్సవం ఏర్పాట్ల పరిశీలన

కాణిపాకం: కాణిపాకంలో బుధవారం జరిగే రథోత్సవ ఏర్పాట్లను డీఎస్పీ సాయినాథ్ పరిశీలించారు. సీఐ శ్రీధర్‌నాయుడు, ఎస్‌ఐ నరసింహులుతో కలిసి రథోత్సవ సమయంలో తీసుకోవాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా, రథోత్సవం ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. ఇందుకు ఆరుగురు సీఐలు, 14 మంది ఎస్‌ఐలు, 270 మంది కానిస్టేబుళ్లు ఉంటారని తెలిపారు.

వీ.కోట: వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జెడ్పీ చైర్మన్, నాయకులు, ప్రజాప్రతినిధులు



పుంగనూరు: వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మాజీ ఎంపీ రెడ్డెప్ప, చైర్మన్ అలీమ్‌బాషా, పలమనేరు: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ





మది నిండా నువ్వే రాజన్నా..!

ఉచిత విద్యుత్‌తో రైతుల జీవితాల్లో వెలుగులు నింపావ్
సాగునీటి ప్రాజెక్టులతో పుడమి తల్లిని పులకరింపచేశావ్
108 అంబులెన్స్, ఆరోగ్యశ్రీలతో వేలాది మందికి పునర్జన్మనిచ్చావ్
ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో లక్షలాది మంది విద్యార్థులకు ఉజ్వల భవితనిచ్చావ్
భౌతికంగా దూరమై 16 ఏళ్లు గడచినా
అభివృద్ధి, సంక్షేమ పథకాలతో మది నిండా
నీవే రాజన్నా..!
ఎటు చూసినా చెరగని నీ జ్ఞాపకాలనే శ్వాసిస్తూ..
గుండెల నిండా నిన్నే స్మరిస్తూ ఉంటామన్నా..!
.. అని పలమనేరు, కుప్పం, పుంగనూరు నియోజకవర్గాల ప్రజలు, అభిమానులు, నాయకులు కీర్తించారు.

పలమనేరు: అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పేదల గుండెల్లో కొలువైన దేవుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ కీర్తించారు. మంగళవారం స్థానిక మార్కెట్ కమిటీ వద్ద పార్టీ శ్రేణులతో కలసి ఆయన వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. వైఎస్ పాలనలో కులమతాలకతీతంగా అందరికీ మేలు చేశారన్నారు. పలమనేరు వాసుల దాహార్తిని తీర్చేందుకు కౌండిన్య నదిపై కాలువపల్లె వద్ద రూ.52కోట్లతో ప్రాజెక్టును చూసినప్పుడల్లా ఆయన గుర్తుకొస్తారన్నారు. అంతేకాకుండా రాజీవ్ ఆరోగ్యశ్రీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, రుణమాఫీ, 108, 104, ఆరోగ్య శ్రీ,ముస్లింలకు రిజర్వేషన్, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు రుణమాఫీ, ఇత్యాది పథకాలతో లక్షలాది మందికి మేలు చేశారన్నారు. ఆయన భౌతికంగా దూరమై 16 ఏళ్లయిననూ ఆయన ప్రజల హృదయాల్లో చిరస్మరణీయలని కీర్తించారు.అలాగే, నక్కపల్లెలోని వైఎస్ విగ్రహానికి రూరల్ మండల నాయకులు పూలమాల వేసి నివాళుర్పించారు. కార్యక్రమాల్లో పట్టణ, మండల కన్వీనర్లు హేమంత్ కుమార్‌రెడ్డి, బాలాజీనాయుడు, నాయకులు మండీసుధా, మురళీకృష్ణ, జాఫర్, విశ్వనాథ రెడ్డి, రహీంఖాన్, చెంగారెడ్డి, నాగరాజు,శ్యామ్‌సుందర్, అమరనాథ రెడ్డి, నరేష్, జమీలా, శ్యామ్, సుబ్బు, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో కొలువైన నేత వైఎస్సార్

వి.కోట: ప్రజల గుండెల్లో కొలువైన ఏకైక నేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు కీర్తించారు. స్థానిక వైఎస్సార్ విగ్రహానికి జెడ్పీ చైర్మన్, ఎంపీపీ యువరాజు, పార్టీ రాష్ట్ర కార్యదర్శ పీఎస్ నాగరాజు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఏ గౌస్, వైస్ ఎంపీపీలు లక్ష్మణ్ రెడ్డి, తమీమ్‌ఖాన్, సర్పంచులు, ఎంపీటీసీలు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు ఘన నివాళులు

పెద్దపంజాణి: స్థానిక వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాగారెడ్డి పార్టీ శ్రేణులతో కలసి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే అప్పినపల్లెలో సర్పంచ్ సుజాత ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించారు. వైస్ ఎంపీపీ జీడీ బాబు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ శంకరప్ప, సర్పంచులు రవికుమార్, చంద్రశేఖర్, భాస్కర్, లతీఫ్, ఎంపీటీసీలు మోహన్‌రెడ్డి, గురుమూర్తి, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గంగవరంలో..

గంగవరం: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ప్రహ్లాద, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గిరిరాజారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, చలపతిరెడ్డి, ఆనంద, రెడ్డి, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లెలో...

బైరెడ్డిపల్లె: మండల పరిషత్ కార్యాలయం వద్ద వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ కార్యదర్శి బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి, వైస్ ఎంపీపీలు రూపజయ కుమార్‌రెడ్డి, నారాయణస్వామి, మండల కన్వీనర్ కార్తిక్, తదితరులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మండల యూత్ ప్రెసిడెంట్ మహేష్ బాబు, సర్పంచులు వెంకటేష్, రాజప్ప, వైస్ సర్పంచ్ తబ్రాజ్‌బాషా, కో–ఆప్షన్ సభ్యులు ఫైజుల్లాసాబ్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుంగనూరు నియోజకవర్గంలో..

పుంగనూరు: పుంగనూరులో వైఎస్సార్ విగ్రహానికి మాజీ ఎంపీ రెడ్డెప్ప, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, ఎంపీపీ భాస్కర్‌రెడ్డి , వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నాగభూషణం పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీ మాట్లాడారు. రాజన్న ఆశయాల బాటలో పయనిస్తామన్నారు. పీకేఎం ఉడా మాజీ చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, సీమ జిల్లాల మైనారిటీ సెల్ ఇన్‌చార్జ్ ఫకృద్దీన్ షరీఫ్, జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ అమ్ము, బోయకొండ మాజీ చైర్మన్ నాగరాజారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అమరేంద్ర, పార్టీ రాష్ట్ర యూత్ కమిటీ డైరెక్టర్ కొత్తపల్లి చెంగారెడ్డి, పార్టీ పట్టణ, రూరల్ అధ్యక్షులు ఇర్ఫాన్, అమరనాథరెడ్డి పాల్గొన్నారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: స్థానిక బస్టాండుతోపాటు కొలింపల్లె క్రాసు, పెద్దకొండామర్రి, లద్దిగం, చారాలలోని వైఎస్సార్ కాంస్య విగ్రహాలకు ఆయా పంచాయతీల ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు దామోదరరాజు, పార్టీ మండల కన్వీనర్ నాగభూషణరెడ్డి, వైస్ ఎంపీపీలు సుధాకర్ రెడ్డి, నరసింహులు యాదవ్, బోయకొండ మాజీ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ, యూత్ విభాగం రాష్ట్ర కార్యదర్శి మిద్దింటి కిషోర్‌బాబు, మాజీ ఎంపీపీలు రుక్మిణమ్మ, అంజిబాబు, సింగిల్ విండో మాజీ చైర్మన్ రవిచంద్రారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు వెంకటరమణ, లడ్డూ రమణ, విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి కళ్యాణ్, ఎస్టీ విభాగం రాష్ట్ర మహిళా కార్యదర్శి అనుప్రియ, కో–ఆప్షన్ మెంబర్ సాధిక్ బాషా సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

సదుంలో..

సదుం: మండల కేంద్రంలో వైఎస్సార్‌తోపాటు నేతాజీ విగ్రహాలకు వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్ రెడ్డి, పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే, చెరకువారిపల్లెలో సింగిల్‌విండో మాజీ చైర్మన్ తిమ్మారెడ్డి, జోగివారిపల్లెలో ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించారు. సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పులిచెర్ల మండలంలో..

పులిచెర్ల(కల్లూరు): కల్లూరులోని నాలుగు రోడ్ల కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, మండల కన్వీనర్ నాదమునిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముర్వత్ బాషా, ఎస్ఎస్ రెడ్డి ప్రకాష్, హేమసుందరరెడ్డి, పోకల చంద్ర, చంద్రశేఖరరెడ్డి, నిరంజన్‌రెడ్డి, మునీర్‌ఖాన్, రాయల్‌మోహన్, గోవిందరెడ్డి, ఎస్వీ.రమణ, శివ, కేశవరెడ్డి, కృష్ణమూర్తి, శ్రీనివాసులు, ఖాదర్‌వల్లీ, చంద్రబాబు, రాజారెడ్డి, జేడీ.నారాయణ, సైదుల్లా, దేవేంద్రరెడ్డి, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: చిచ్చిలివారిపల్లెలో వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి నివాళులు అర్పించి మాట్లాడారు. అలాగే పెద్దమల్లెల గ్రామ పంచాయతీ నడింపల్లెలో పేదలకు అన్నదానం చేశారు. పార్టీ నాయకులు కరీముల్లా, విజయశేఖర్, కోటా వెంకటరమణ, సూర్యనారాయణ రెడ్డి, మహబూబ్‌బాషా, బావాజాన్, బాలాజీ, వెంకటరత్నం, రవీంద్ర, సురేంద్రనాయుడు, రమణయ్య, అల్లాబక్ష్, రాజాసాహెబ్, మంజూర్, కుమార్ నాయుడు, నాగరాజ, కమలాకర్ రెడ్డి, నీరజాక్షులు నాయుడు పాల్గొన్నారు.

జయహో వైఎస్సార్..!

కుప్పం రూరల్: కుప్పం పట్టణంలోని వైఎస్సార్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. మహానేత వైఎస్సార్ అమర్ రహే.. అంటూ నినదించారు. వైఎస్సార్ సీపీ నాయకులు హఫీజ్, మణి, మునిరాజు, మోహన్‌రామ్, నాగరాజు, విజయ్, రాజ్‌కుమార్, భాగ్యరాజ్, నవీన్, అరుణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహానేతకు ఘన నివాళి

శాంతిపురం: మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి, పూజలు చేసి నివాళులు అర్పించారు. శాంతిపురం మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, రెస్కో మాజీ చైర్మన్ చక్రపాణిరెడ్డి, నాయకులు ఏవీ జయరాం, సోమారెడ్డి, దేవేంద్రప్ప, బీవీ చలం, రాజప్ప, రామకృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, విజయకుమార్, ప్రభాకరరెడ్డి, గజ్జల రమేష్, కోదండరెడ్డి, మంజునాథ్, మురుగేష, సురేష్, అశ్వత్‌బాబు, చలపతి, గంగాధర్, జోని రామ్మూర్తి, మురళీమోహన్‌రెడ్డి, ఆంజప్ప, రామచంద్ర, శ్రీనివాసులు, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



గుడుపల్లెలో వైఎస్ఆర్ స్మారక సమాధి వద్ద..

గుడుపల్లెలో..

గుడుపల్లె: గుడుపల్లె రోడ్డులోని పాగురుపల్లె క్రాస్ వద్ద ఉన్న వైఎస్ఆర్ స్మారక సమాధి వద్ద ఘన నివాళులు అర్పించారు. ప్రత్యేకంగా పూలతో అలంకరించి, కొవ్వొత్తులు, దీపాలు వెలిగించి మౌనం పాటించారు. అలాగే సంగనపల్లె, బెగ్గిలిపల్లె, నల్లగాంపల్లె తదితర గ్రామాలలో వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటాలను ఉంచి నివాళులు అర్పించారు. మండల కన్వీనర్ రామక్రిష్ణ, జెడ్పీటీసీ క్రిష్ణమూర్తి, నాయకులు నాగభూషణం , రామమూర్తి, నాయకులు పాల్గొన్నారు.





వీ.కోట: పేదలకు అన్నదానం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు, పలమనేరు: నక్కపల్లెలో..





గంగవరంలో.., పెద్దపంజాణి: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బాగారెడ్డి, పార్టీ నాయకులు









పెద్దపంజాణి: అప్పినపల్లెలో వైఎస్సార్‌కు శ్రద్ధాంజలి ఘటిస్తున్న నాయకులు, బైరెడ్డిపల్లె: నివాళులు అర్పిస్తున్న నేతలు, శాంతిపురం: వైఎస్ఆర్‌కు నివాళి అర్పిస్తున్న నాయకులు, చౌడేపల్లె: కొలింపల్లె క్రాసులో..











చౌడేపల్లె బస్టాండు వద్ద.., సదుం: నివాళులు అర్పిస్తున్న పెద్దిరెడ్డి, నాయకులు, కల్లూరులో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, రొంపిచెర్ల: చిచ్చిలివారిపల్లెలో.., రొంపిచెర్ల: నడింపల్లెలో అన్నదానం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వంచనలో ఘనాపాటి చంద్రబాబు

పలమనేరు: అధికారంలో కోసం అడ్డగోలు హామీలతో ప్రజలను వంచించడంతో చంద్రబాబు నాయుడు ఘనాపాటి అని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాలాజీనాయుడు ప్రజలకు వివరించారు. మండలంలోని మొరం పంచాయతీ నక్కపల్లెలో «బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ» కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి క్యూ ఆర్ కోడ్‌తో చంద్రబాబు హామీల మోసాలను ప్రజలకు తెలియజేశారు. కరపత్రాలు పంచారు. కార్యక్రమంలో నాయకులు విశ్వనాథరెడ్డి, చిట్టి, అమరనాథరెడ్డి, నరసింహారెడ్డి, మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.



నక్కపల్లెలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహిస్తున్న పార్టీ నాయకులు

ఉపాధి పనుల పరిశీలన

శాంతిపురం: మండలంలో ఉపాధి హామీ పథకం పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఏపీఆర్ కుమార్ కోరారు. మంగళవారం ఆయన కొలమడుగు పంచాయతీలో చేస్తున్న ఉపాధి పనులను పరిశీలించి, మస్టర్లను తనిఖీ చేశారు. కూలీలతో ఆయన మాట్లాడారు. వ్యవసాయ పనులు లేని సమయంలో ఉపాధి పనులతో ఆదాయం పొందవచ్చన్నారు. పూడికతీత, నీటి కుంటల నిర్మాణం పనులతో భూగర్భ జలాల మట్టం పెంచుకోవడానికి దోహదం చేస్తాయన్నారు. అనంతరం స్థానికంగా ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులు సాగు చేస్తున్న పూలు, పండ్ల తోటలను పరిశీలించారు.



కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీఓ కుమార్

సామిత్వ సర్వే వేగవంతం చేయండి: ఆర్డీఓ

చౌడేపల్లె: సామిత్వ సర్వేను వేగవంతం చేయాలని పలమనేరు ఆర్డీఓ భవాని ఆదేశించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లకు సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్డీఓ మాట్లాడుతూ, నిర్ణీత గడువులోపు ప్రతి ఇంటినీ పరిశీలించి, స్థలాన్ని కొలతలు వేసి, ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా హద్దులు గుర్తించాలన్నారు. గ్రామ కంఠం , సొంత స్థలాల వివరాలను తెలిపి నివేదిక ఇచ్చిన వెంటనే యాజమాన్య హక్కు కార్డులను అందజేస్తామని చెప్పారు. సమావేశంలో ఎంపీడీఓ లీలామాధవి, తహసీల్దార్ పార్వతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీఓ భవాని

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి చర్యలు

- చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డెప్ప

పుంగనూరు: మారుమూల ప్రాంతాలలో కూడా వైఎస్సార్‌సీపీ బలోపేతానికి చర్యలు తీసుకున్నట్లు మాజీ ఎంపీ రెడ్డెప్ప తెలిపారు. మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగభూషణం, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, సీమ జిల్లాల మైనారిటీ సెల్ ఇన్‌చార్జ్ ఫకృద్దీన్ షరీఫ్, మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము తో కలసి 31 వార్డుల కౌన్సిలర్లు, పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. మాజీ ఎంపీ మాట్లాడుతూ, మాజీ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశంతో రెండు వార్డులకు ఒక ఇన్‌చార్జిని, పట్టణానికి ఐదుగురు ఇన్‌చార్జ్‌లను నియమించామన్నారు. వీరంత ప్రతి ఇంటికీ వెళ్లి ఒక్కొక్క వార్డులో వంద మందికి తక్కువ లేకుండా పార్టీ క్యాడర్‌ను సిద్ధం చేస్తారని, ఈ క్యాడర్‌తో పెద్దిరెడ్డి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహిస్తారన్నారు. ఇదేవిధంగా నియోజకవర్గవ్యాప్తంగా క్యాడర్‌ను పటిష్ట పరుస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే తీవ్ర వ్యతిరేకత మూటకట్టుకుందని, ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, నెరవేర్చని హామీలను ఎండగడుతూ ప్రజలను చైతన్యవంతుల్ని చేస్తామన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ఇర్ఫాన్, నాయకులు అమరేంద్ర, పూల త్యాగరాజు, కృపాకర్, లక్ష్మణరాజు, ఖాదర్‌బాషా, జయకృష్ణ, రమణ, రాజేష్, కిశోర్, సోము, హరి, మమ్ము, హేమంత్, అస్లాం మురాది, నూర్, మధు, నయాజ్, అయాజ్ , రజి అహమ్మద్, అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీ నాయకులతో సమావేశం నిర్వహిస్తున్న రెడ్డెప్ప, నాగభూషణం, అలీమ్‌బాషా

హైవేపై గుంతకు మరమ్మతులు



గుంతలో కంకర నింపుతున్న ట్రాక్టర్

సాక్షి ఎఫెక్ట్..

గంగవరం: వర్షాల కారణంగా స్థానిక ఫ్లైఓవర్ వద్ద హైవేలో భారీ గుంత ఏర్పడింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. దీనిపై గతంలో సాక్షి పత్రికలో పలుసార్లు కథనాలు ప్రచురించినా ఆర్‌అండ్‌బీ అధికారులు ఏ మాత్రం పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో ఎంపీఐ మధుసూదన్‌రెడ్డి స్పందించారు. తన సొంత ఖర్చులతో మంగళవారం గుంతకు కంకర తోలి జేసీబీతో మరమ్మతులు చేయించారు. వాహనదారులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.